సత్యప్రచార గ్రంథమాల — ద్వితీయానుబంధం

ఆషాఢమాసం - అసలు రహస్యం
&
ఏడు సూతక నిర్ణయం

గ్రంథ పరిష్కర్తలు :
ఆగమాచార్య పండిత శ్రీమాన్
డా॥ వేదాంతం అనంతపద్మనాభాచార్యులుగారు
మహాగ్నిచిత్
కప్పగంతు యజ్ఞవెంకటసుబ్రహ్మణ్యయజ్వాగారు

గ్రంథ సంకలనకర్త :
పరాశరం రామకృష్ణమాచార్యులు
కుమ్మమూరు - కృష్ణాజిల్లా

1991

సత్యప్రచార గ్రంథమాలయందు ముద్రించిన గ్రంథములు

A కుసుమములు

1. శ్రీ వైఖానస సంధ్యా వందన వివరణము
2. వివరణోక్త త్రికాల సంధ్యావందనం మరియు ఆహ్నిక ప్రశ్నపత్రములు
3. శాంతి కళ్యాణము
4. నామకరణ వివరణము
5. అన్నప్రాశన వివరణము
   (ప్రవాసాగమన పిండవర్ధన వివరణ సహితము)
6. చౌల వివరణము (అక్షరాభ్యాస వివరణ సహితం)

B. అనుబంధములు

1. శ్రావణ పూర్ణిమ వైశిష్ట్యము
1. ఆషాఢమాసం - అసలు రహస్యం
   (ఏడు సూతక వివరణ సహితం)

త్వరలో ముద్రింపబడు గ్రంథములు

1. గర్భసంస్కార వివరణము
2. వాస్తుశాస్త్ర వివరణము
3. ఉపవయన వివరణము
4. వివాహ వివరణము
5. ముహూర్త వివరణము

ఆషాఢమాసం - అసలు రహస్యం

&

ఏడు సూతక నిర్ణయం

గ్రంథ పరిష్కర్తలు :
ఆగమాచార్య పండిత శ్రీమాన్
డా॥ వేదాంతం అనంతపద్మనాభాచార్యులుగారు
మహాగ్నిచిత్
కప్పగంతు యజ్ఞవెంకటసుబ్రహ్మణ్యయజ్వాగారు

గ్రంథ సంకలనకర్త :
పరాశరం రామకృష్ణమాచార్యులు
కుమ్మమూరు - కృష్ణాజిల్లా

1991

ప్రథమ ముద్రణ :
ప్రజాపతి–శ్రావణ–పూర్ణిమ

వెల రు. Rs 3 00 ;

ద్రవ్య దాతలు :
1] D. S. V. S. దీక్షితులుగారు - మచిలీపట్నం
2] పడవల సత్యనారాయణగారు - వుయ్యూరు
3] A. వెంకటాచార్యులుగారు - చేగిరెడ్డిపాడు

ప్రచురణ :
సత్యప్రచార గ్రంథమాల
కుమ్మమూరు - కృష్ణాజిల్లా

గ్రంథ ప్రాప్తిస్థానము :
P. R. K. ఆచార్యులు (టీచరు)
కుమ్మమూరు
గరికపర్రు పోస్టు
(వయా) వుయ్యూరు - 521165
కృష్ణాజిల్లా (A. P.)

గ్రంథమాల మహారాజపోషకులు :

కీ. శే. దీవి సత్యనారాయణాచార్యులు
గారి జ్ఞాపకార్థము
కుమార్తె D. S. V. శ్రీనివాసదీక్షితులుగారు

దీవి సత్యనారాయణాచార్యులుగారి
జీవిత సంగ్రహం

కృష్ణాజిల్లా ఏలూరు గ్రామమునందు దీవి వెంకటాచార్యులు, వేంకటలక్ష్మమ్మ దంపతులకు ది 15-7-1902 సంవత్సరంలో దీవి సత్యనారాయణాచార్యులుగారు జన్మించిరి. వీరు వైఖానస కుటుంబమున జన్మించి కృష్ణానదీతీర పుణ్య తీర్థములలో ఒకటైన ఏలూరులోని రఘునాయకస్వామి దేవాలయమున అర్చకత్వముచేసి స్వామివారి అనుగ్రహము నకు పాత్రులైనారు. చాలాకాలము ఎలిమెంటరీస్కూలునందు ఉపాధ్యాయుడుగా పనిచేయుటయేగాక పాఠశాల యాజమాన్యము చక్కగ నిర్వహించి అభివృద్ధి చేసినారు. హోస్టు మాష్టరుగాను, దస్తావేజుల రైటరుగాను ప్రజల మన్ననలను పొందిరి. మహాశివరాత్రి పర్వదినమున ఏలూరు తిరునాళ్ళకు వచ్చు భక్తులకు అన్నదానముచేసి అపర దానకర్ణనివలె పేరు ప్రఖ్యాతులు గడించిరి. కృష్ణాజిల్లా దివితాలూకా ఐనంపూడి గ్రామంలోని పండిత పరాశరం గోపాలాచార్యులుగారి కుమార్తె రంగనాయకమ్మను వివాహమాడి సంసార జీవితమును గడిపిరి. వీరికి ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు, మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు, మునిమనుమరాండ్రు సుమారు 150 సభ్యులుగల కుటుంబమున వీరు అన్ని కోర్కెలు నెరవేర్చుకొని ది 25-7-1990వ తేదీన పరమపదమును పొందిరి.

శ్రీ లక్ష్మీహయగ్రీవాయనమః

ఆషాఢమాసం అసలు రహస్యం

ఆషాఢమాసం వస్తుందంటే నూతనముగా వివాహమైన వధూవరులేగాక వివాహ గృహారంభాది శుభకార్యములు చేసుకొనువారుకూడ ఆభ్యంతరంతో అలమటిస్తూనేయున్నారు ఎప్పుడు ఎవరు ఆచరణలో పెట్టారోగాని ఇప్పటివరకు ఆషాఢమాసంలో అత్తగోడలు, అత్త అల్లుడు గుమ్మం దాటకూడదనే దురాచారం నూతన వధూవరుల పాలిటి ప్రతిబంధకమైచాలా బాధకలిగిందు చున్నది. ఈ బాధ విరగడ చేసికొనుటకై అత్తమామలను దూరంగాపంపి ఆషాఢంలో విరహవేదనను భరించలేని వధూవరులు వేరు కాపురములు పెట్టుటకు పడు కష్టములు భగవంతునకే ఎరుక. ఈ ఆచారం శాస్త్రసమ్మతం కాదా అని ఆలోచిస్తే అల్లుళ్ళతో బాధపడలేని అత్తమామలు ఒకనెలైనా విశ్రాంతి తీసికోవటానికి చేసిన పన్నుగడేమోనని చాలామంది అభిప్రాయం వెల్లడి చేయుచున్నారు.

అత్త అల్లుడు గుమ్మందాటనప్పుడు అల్లుడు అత్తగారింటికి శ్రావణమాసంలో అడుగుపెట్టగానే గుమ్మాల దగ్గర కొబ్బరికాయలుకొట్టి గృహములోనికి వచ్చుట ఒక విశేషం. ఈ విషయం శాస్త్రసమ్మతమైనచో కోడలుకూడ అత్తగారింటికి

వెళ్ళగానే గుమ్మాలవద్ద కొబ్బరికాయలు కొట్టవలెనుగదా! ఆవిధముగా చేయుటలేదు. నూతన గృహప్రవేశ సమయమందుగాని, పాడుపెట్టిన గృహములు మరల ప్రారంభించుటకు ప్రవేశించు సమయములందుగాని గుమ్మాలవద్ద కొబ్బరికాయలు కొట్టవలెను అని శాస్త్రమునందున్నది. వీనిలో ప్రస్తుతం అల్లుళ్ళు కొట్టు కొబ్బరికాయలు దేనికి వర్తించునో పరమాత్మకే తెలియాలి.

శాస్త్రములోని విషయములు తెలిసికొనుట, ఆచరణ చేయుట మన కర్తవ్యము. వివాహమైన మొదటి సంవత్సరమున వధువు చైత్రమాసమున తండ్రిగృహమునను, ఆషాఢమాసమున భర్తగృహమున, పుష్యమాసమున అత్తవారింట నుండకూడదని పెక్కుగ్రంథములలోయున్నది.

చైత్రమాసమున వసంత ఋతుప్రారంభము. ప్రకృతి యంతయు నూతన వికాసముచెంది ఫల పుష్పాదులచే శోభాయమానమై ప్రతి జీవిని ఆనంద పరవశము చేయును. ఆరోగ్యవంతమైన కాలము. కామోద్రేకముచే దంపతులు విరహవేదన భరించలేని కాలము. శారీరకముగను మానసికముగను ఉత్సాహవంతులైన దంపతులకు కలుగు సంతానము ఆరోగ్యవంతులగుదురు కాన అట్టి అవకాశము కల్పించుటకై నూతన వధువును భర్తగృహమున యుండుటకు పుట్టినింటివద్ద యుండకూడదని శాసించి యుండవచ్చును.

ఆషాఢమాసం అనారోగ్యానికి ఆటపట్టు. ఎండలు కొసినమొదట వర్షములు పడగానే వాతావరణమంతయు కలుషిత మగునుం ప్రతి జీవియు జలుబు, జ్వరము, అతిసారము మొదలైన అనారోగ్యములచే బాధపడుచుండును. అనారోగ్యముగా యున్న దంపతులకు కలుగు సంతానముకూడ అనారోగ్యవంతులై యుందురు. కాన అట్టి ఆషాఢమాసమున భార్యా భర్తలు వేరుగా నుండుట శ్రేయస్కరమని తలంచి ఆషాఢమాసమున భర్తగృహంబున యుండకూడదని శాసించిరి.

పుష్యమాసమున ఎంత బీదవాడైనను ధనవంతుడగును అనగా ఎటువంటివాడికైనా ఏదోవిధముగా చేతిలో డబ్బులుండురోజులు. పుష్యమాసము పంటలన్నియు ఫలితమునకు వచ్చుటవలన రైతులతో పాటు అన్ని వృత్తులవారికి ధనలోపముండదు. కూతురు అల్లుడు తన ఇంటివద్దనుండి వేడుకలు జరుపుకొనుటకు తగిన కాలము సంక్రాంతి పండుగకూడ ఈ నెలలోనే వచ్చుటవలన నూతన వధూవరులను లాంఛనములచే గౌరవించి పంపుటకు అనువైన కాలమగుట వలన పుష్యమాసమున పుట్టినింటివద్ద యుండుటకై అత్తవారింట యుండకూడదని శాసించి యుండవచ్చును. ఈ మూడు విషయములు ఆచరణయోగ్యముగా యున్నవి.

"ఉద్వాహోత్సధమే పుష్యే ఆషాఢే చాధిమాసకే।
నచభర్తృగృహేవాసః శ్రైష్ఠే తాతగృహే తథా" వివాహ

మైన మొదటి వత్సరమున పుష్యమాసము, ఆషాఢమాసము, అధికమాసములయందు (గొత్తకోడలు భర్తగృహమున యుండకూడదనియు చైత్రమాసమున తండ్రిగృహమున యుండకూడదని ధర్మప్రవృత్తి (గంథమున యున్నది. నిర్ణయ సింధునందుకూడ "ఉద్వాహాత్ప్రథమే శుచౌ యది వసేద్భర్తుర్గృహే కన్యకా। హన్యాత్తజ్జనసీం తమే నిజతనుం జ్యేష్ఠే పతిజ్యేష్ఠకం। పౌష్యే చ శ్వశురం పతించమలినే చైత్రేస్వపిత్రాలయే। తిష్ఠన్తీ పితరం నిహంతి న భయం తేషామభావే భవేత్" వివాహమైన మొదటి సంవత్సరమున నూతన వధువు ఆషాఢ మాసమునందును, శ్రావణమాసమునందును, జ్యేష్ఠ మాసమునందును, పుష్యమాసమునందును, శూన్య మాసములందును భర్తగృహమున యుండరాదు యున్నచో వరుసగా అత్తగారికి, తనకు, బావగారికి, మామగారికి, భర్తకు కీడు కలుగును. చైత్రమాసమున తండ్రియింట నున్నచో తండ్రికి కీడు కలుగునని యున్నది. ఈవిధముగా నైనను భర్తగృహమున మాత్రమే యుండకూడదని యున్నది గాని అత్తగారున్నచోట అని చెప్పబడలేదు. ఈనియమములు నూతన వధువునకు మాత్రమే చెప్పిరి. అత్త అల్లుడు గుమ్మం దాటకూడదు, అత్త కోడలు గుమ్మం దాటకూడదను విషయం ఏ (గంథములందును లేదు. శాస్త్రములందున్న పై విషయము లను వదలి శాస్త్రములలో లేని విషయము ఆచరించుట దురాచారమే యగును. శాస్త్రసంబంధములేక ఎవరికి తోచి

నట్లు వారు చేయు కర్మలు సత్ఫలితములు కలుగచేయవు. "స్వాభిప్రాయకృతం కర్మ యతికించిద్విధివర్జితం।క్రీడాకర్మైవ బాలానాం తత్సర్వం స్యాన్నిరర్థకం" అని శాస్త్రము. కావున విచ్చావంతులైన వారందరు ఈ దురాచారమును రూపు మాపుటకు కృషి చేయగలరని ఆశించుచున్నాను.

కొందరు ఆషాఢమాసము శూన్యమాసమని వివాహాది శుభకార్యములేకాక గృహారంభాది అత్యవసర పనులుకూడ ఆపుదల చేయుచున్నారు. ఈ విషయమును గురించి ముహూర్త దర్పణమున "ఉత్తరాయణగే సూర్యే వివాహ చైత్రంతు వర్జయేత్। వివాహచైత్రో ధనుషి పుష్యో మిథునే ఆషాఢకోపిచ। కన్యాభాద్రపదో మాసః శూన్యమాసాః ప్రకీర్తితాః" శూన్యమాసములనగా చైత్ర మాసము నందు రవి మిథునములో యున్నంతకాలము, భాద్రపదమున కన్యారాశిలో రవి యున్నంతవరకు, పుష్యమాసమునందు రవి ధనస్సులో యున్నంతవరకు మాత్రమే శూన్యమాసము లని చెప్పబడెను. ఆ సమయములందు మాత్రము వివాహాది శుభకార్యములు నిషేధింపబడినవి.

"పౌష్యేనదూష్యేమ కరేణయుక్తః। చైత్రస్తథామేష సమన్వితశ్చ! శుచిర్నదూష్యోకట కేనయుక్తః। భాద్రస్తథాసింహ సమన్వితశ్చ" అని ముహూర్త గ్రంథములందును "మేషస్థే రవౌ చైత్రేపి గృహం శుభం యస్తుచైత్రోని షిద్ధ

సమిూనార్క-విషయః। కర్కటస్థే సూర్యే ఆషాఢేపి శుభం, ఆషాఢ నిషేధస్తు మిథునార్క-విషయః। సింహగతే సూర్యే భాద్రపదేపి శుభం. యస్తు భాద్రపద నిషేధః సకన్యార్క-విషయః।మకరస్థే సూర్యే పౌషేపి శుభం. నిషేధస్తు ధనురర్క-విషయః అనివాస్తు కల్పద్రుమ,వాస్తు నారాయణీయాది గ్రంధం లందును యున్నందున మేషరాశిలో సూర్యుడున్నంతకాలము చైత్రమాసము, కర్కాటక రాశిలో సూర్యుడున్నంతవరకు ఆషాఢమాసము, సింహ రాశిలో సూర్యుడున్నంతవరకు భాద్రపదమాసము, మకరరాశిలో సూర్యుడున్నంతవరకు పుష్యమాసము శూన్యమాసములుకాదు. ఆసమయమున గృహారంభాది శుభకార్యములు చేయవచ్చును. శుభప్రదము లగును అని శాస్త్ర నిర్ణయము.

ఏడు సూతక నిర్ణయం

మనిషి మరణించిన తరువాత వారి పుత్రులకు సంవత్సరమువరకు ఏడు సూతకం [సంవత్సరాశౌచం] ఉండుననియు వారు అర్చనాది దైవకార్యములకు వివాహాది శుభకార్యములకు, పుష్కరశ్రాద్ధాది పితృకార్యములకు అర్హులు కారనియు ఎక్కువమంది ప్రజలలో వేళ్ళూనుకొన్న ఈ ఆచారము శాస్త్రసమ్మతమేనా అని ఆలోచించిచూ పూర్వము కొందరికి కొన్ని సమయములందు మాత్రము సదాచారముగా యున్న ఈ ఆచారము నేడు అందరికి దురాచారముగా మిగిలినది.

పైతృక కర్మ శాస్త్రసమ్మతమైన పద్ధతి

చనిపోయినరోజున దహన సంస్కారము చేసి, రెండవ రోజున పునర్దహనము, నాల్గవరోజున అస్థిసంచయనము ఏడవ రోజు చితాపిధానము చేసి మొదటిరోజు నుండి పదవరోజు వరకు తిలోదక, వాసోదక, పిండ ఒలిదానాదులు ప్రేత నుద్దేశించి చేయవలెను. పదకొండవ (11) రోజు ఆద్యమాసిక ఏకోద్దిష్టశ్రాద్ధము 1, ప్రతినెల ప్రారంభమున మరణించిన తిథి యందు మాసికములు 12, ఊనమాసికం నెలలోపు 1, త్రైపక్షికం మూడవ పక్షమున 1, ఆరవ మాసమున ఊన షాణ్మాసికం 1, సంవత్సరాంతమున ఊనాబ్దికం 1, మొత్తం పోడశ (16) ఏకోద్దిష్ట శ్రాద్ధములు ఆచరించి సంవత్సరాంత మున సపిండీకరణ చేయవలెను. పూర్వము ఎక్కువమంది ఈ శాస్త్రవిధానమును ఆచరించెడివారు.

సపిండీకరణావశ్యకత

1] సపిండీకరణ చేసినచో మరణించిన వ్యక్తి ప్రేతత్వము నుండి విముక్తి నొంది వసురూపము పొంది పితృత్వ ప్రాప్తికలుగును, ప్రేతత్వ మున్నంతవరకు కర్తకు ఆశౌచ ముండును ఆశౌచ మున్నంతవరకు దైవ, శుభ, పిత్ర్యకార్య ములు చేయరాదు.

---

1) పైతృమేధికే "త్రయాణామపి పిండానాం ఏకేనాపి సపిండనే। పితృత్వమశ్నుతే ప్రేత ఇతి ధర్మోవ్యవస్థితః।

ఏడు సూతక నిర్వచనం

2] సపిండీకరణయందు కాలకామక విశ్వేదేవులు ఇరువురు. ప్రేత ఒకరు, పితరులు ముగ్గురు. విష్ణుస్థానమున ఒకరు మొత్తము ఏడుగురు (7) ఆరాధింపబడుదురు. అందు వలన సపిండీకరణమునకు ఏడుగుసు శ్రాద్ధమని పేరువచ్చినది. పూర్వకాలము పేర్లు ఈనాడు అనేకము రూపాంతరము పొందినవి. ఆదేవిధంగా ఏడుగుసును ఉద్దేశించి చేయు శ్రాద్ధమును ఏడూరు శ్రాద్ధమనియు, ఏడూరు మాసికమనియు వ్యవహరించుచు ఏడూరు శ్రాద్ధము వరకు ఉండు అశౌచమును ఏడు సూతకము అనియు, సంవత్సరాంతమున సపిండీకరణ చేయుటచే సంవత్సరము వరకు ఉండు అశౌచమగుటచే సంవత్సరాశౌచమనియు, ఏటిసూతకము అనియు దీనికి పేర్లు సార్థకమైనవి.

ఏడు సూతకమున పాటించవలసిన నియమములు

సంవత్సరాంతమున సపిండీకరణ చేయువారందరు సంవ

---

2) విశ్వేదేవార్థం ద్వౌ, ప్రేతార్థమేకం, తత్ప్రకాదీనాంత్రీన్, విష్ణ్వర్థమేకం క్రమేణనిమంత్రయేత్. స్మృతిరత్నే. "ఆదౌసంపూజయేద్దేవాన్ కాలకామక సంజ్ఞికాన్। విష్ణుం సంపూజయేదంతే నప్రకత్వ ప్రసిద్ధయే."

త్సరము వరకు ఏడు సూతకము ఉండును. కావున బ్రహ్మ చర్యాది నియమములు పాటించుచు దైవకార్యములు, శుభ కార్యములు పితృకార్యములు చేయక దీక్షతో యుండెడివారు 3) తల్లిదండ్రులు మరణించిన దినమునుండి సంవత్సర పర్యం తము కర్తలు ఒకపూట భోజనము చేయుట, ఆనందముగా లేకుండుట, నేలమీద శయనించుట మొదలైన బ్రహ్మచర్య నియమములు పాటించుటవలన వంశాభివృద్ధి కలుగునని శ్రీ వైఖానస కల్పసూత్రమున చెప్పిరి, 4) బ్రహ్మచారి వ్రతమనగా పుష్పములు, గంధములు ధరించకుండుట, మాంసము, కల్లు, సారా సేవించకుండుట, తాంబూలము, స్త్రీ సంగమము వర్జించుట, పాదుకలు, ఛత్రము ధరించ కుండుట, చేయవలెనని వాజిపేయ భాష్యమునను, 5) ఉష్ణోద కము, తైలాభ్యంగము గంధపుష్ప మైథునాది కర్మలు వర్జించవలెనని దీక్షితీయమున యున్నది. 6) తల్లిదండ్రుల

---

3) శ్రీసూత్రే "తతః ప్రభృతి ఏకభక్తా నిరానందా అధ శ్శాయినోభవేయుః మాతాపిత్రోర్మృత వాసాః పరివత్సరం బ్రహ్మచారి వ్రతంచరేత్ యస్మాచ్ఛిన్న పితృవ్రతో వంశం వర్ధయేత్" 4) నృసింహ వాజిపేయ భాష్యే" సంవత్సర పర్యంతం స్రగ్గంధమాల్యధారణ మధుమాంస భక్షణ తాంబూల చర్వణ స్త్రీ సంగమనోపాన చ్ఛత్రధారణా దీన్ వర్జయేదితి తద్బ్రహ్మచారి వ్రతంచరేత్"

మృతియందు సపిండీకరణ జరుగువరకు తనయులు స్త్రీ సంభోగము, తైలాభ్యంజనము, తాంబూలసేవన, కారము, ఉప్పు, తీపి పదార్థములు వర్జించవలెను కంచు మొదలైన లోహపాత్రలయందు భుజించుట, ఇతరుల ఇండ్లలో భుజించుట, వేప మొదలైన పుల్లలతో పండ్లు తోముట, వర్జించవలెను. ఏకకాల భోజనము, నేలమీద దర్భాసనాదులపై శయనించుట, దానములు స్వీకరించకుండుట. గంధ పుష్పములు మొదలైన సుగంధ ద్రవ్యములు సేవించకుండుట, అల్పముగా భుజించుట మొదలైన నియమములు పాటించవలెను. సపిండీకరణమునకు పూర్వము స్త్రీ సంభోగము చేసినచో పితరులను ప్రేతను సంవత్సరకాలము రేతస్సు అను బురదలో స్నానము చేయించిన పాపము పొందుదురు. అని బృహస్పతి చెప్పిరి.

---

5) దీక్షితయే "మాతాపిత్రోర్మరణ దినాదారభ్య సంవత్సర పర్యంతం హతవాసాః అనుల్బణ వస్త్రః ఉష్ణోదక తైలాభ్యంగ గంధపుష్ప మైథునాది ప్రతిషిద్ధ కర్మవర్జితః బ్రహ్మచారి వ్రతం చరేత్."

6) బృహస్మృతిః "పిత్రోర్మృతౌ తదారభ్య సపిండీకరణాత్పురా। దోషితం తైలతాంబూలే క్షౌరంచ లవణం మధు। కాంస్యం పరాన్నమధ్వాన్నం వర్జయేత్ దంత ధావనం॥ కాలభోజీచ దర్భేషు అథశ్శాయ్య ప్రతిగ్రహః

7) ఇంకను స్మృతిముక్తా ఫలమునందు "మాతాపితరుల మృతి యందు సంవత్సరము వరకు క్షౌరము చేయించుకొనకూడదు. మూఢత్వముగా చేసినచో రౌరవాది నరకములు పొందు దురు అని యున్నది.

8) తల్లిదండ్రుల మృతియందు సంవత్సర పర్యంతం స్త్రీలతో మైథునము చేయుటకు ప్రయత్నించిన పాపము, ప్రాజాపత్య వ్రతం చేసిన శమించును. శుక్రపతనమువరకు సంగ మము చేసిన చాంద్రాయణవ్రతము చేయవలెను గర్భధారణ జరిగినచో బ్రహ్మహత్యా పాతకము సంభవించును గాన తద్దోష పరిహారార్థ వ్రతములు చేయవలెనని దీక్షితీయమున చెప్పిరి.

గంధఖాద్యాది హింసల్చే అల్పాకీచ వ్రతం చరేత్। ప్రాక్స పిండీకృత్యోర్ధచ్చేత్ స్త్రీయం ప్రేతస్య దాహకః। రేతసః కర్ధమాద్భాతు పిత్యాన్ ప్రేతంచ మజ్జయేత్॥"

7) స్మృతిముక్తాఫలే "మాతాపిత్రోర్మృతౌ ప్రాప్తే వత్సర కేశధారణం। వాపయేద్యది మూఢాత్మా రౌరవం నరకం వ్రజేత్॥"

8) దీక్షితీయే "మాతాపిత్రోర్మృతౌ ప్రాప్తే అర్వాక్సంవత్స రాద్యది। మైథునంతు సమాసాధ్య ప్రాజాపత్యం సమాచ రేత్। యది శుక్రాంత సంయోగః కృచ్ఛ్రంచాంద్రా యణంచరేత్। ఆహితోయది గర్భస్సాత్ బ్రహ్మ హత్యా వ్రతంచరేత్॥

9) సపిండీకరణ చేయకపూర్వము పిండపితృయజ్ఞము అష్టకాశ్రాద్ధము, మాసిశ్రాద్ధములు, పుష్కర శ్రాద్ధము, తీర్థశ్రాద్ధము మొదలైన పితృకార్యములుగాని, వివాహాది శుభకార్యములుగాని చేయరాదు. చేసినచో ఫలితము శూన్యము అని ధర్మశాస్త్రములయందు చెప్పిరి.

10) తల్లిదండ్రులు మరణించిన సంవత్సరమున పుణ్యతీర్థములు సేవించి అందు స్నానాదులు చేయుటగాని, కన్యాదానాది మహా దానములు చేయుటగాని వేదాధ్యయనము చేయుట, నిత్యాగ్ని హోత్రములు చేయుట పితృతర్పణ మొదలైనవి చేయుట పనికిరాదు. ఎందువలననగా సపిండీకరణ జరుగువరకు కర్తకు అశౌచముండును. అనగా ఏడు సూతకముండును గాన దైవకార్యములు, పితృకార్యములు చేయరాదు. సంవత్సరాంతమున సపిండీకరణ చేసినచో సంవత్సర మంతయు ప్రేతరూపముండును. ప్రేతత్వమున్నంతవరకు

---

9) స్మృత్యంతరే "సపిండనం నినాపుత్రః పితృయజ్ఞంనచాశ్రయేత్ । న పార్వణం నాభ్యుదయం కుర్వన్నలభతేఫలం॥

10) నిర్ణయసింధౌ "స్నానంచైవ మహాదానం స్వాధ్యాయం చాగ్ని తర్పణం । ప్రథమేబ్దేనకుర్వీత మహాగురునిపాతనే" ప్రమీతౌ పితరౌయస్య దేవా స్తస్యాశౌచిర్భవేత్ । నదైవం నాపివాపిత్ర్యం యావత్పూర్ణో సపిండతా॥

కర్తకు అశౌచముండును అని ధర్మశాస్త్రములు చెప్పుచున్నవి. కావున పూర్వము అనేకమంది కర్మారులున్నవారుగాని, నిత్య హోమములు చేయనివారు శుభకార్యములు చేయనవసరము లేనివారు సంవత్సరాంతమున సపిండీకరణము చేసి సంవత్సరమంతయు బ్రహ్మచర్యాది నియమములు పాటించుచు ఏడుసూతకమును ఆచరించెడివారు.

సంవత్సరాంత సపిండీకరణే షోడశశ్రాద్ధ నిర్ణయం :

---

11) మృతిచెందినరోజు మొదలు ప్రతి మాసము ప్రారంభమున మృత తిథియందు ఏకోద్దిష్ట మాసికములు పెట్టవలెను. ప్రథమ మాసికము చనిపోయినరోజున సాధ్యము కానందున అశౌచానంతరం అనగా ఏకాదశ [11వ] దినమున పెట్టవలెను అన్యమాసికము 11వ రోజున, ఊనమాసికము మొదటినెల పూర్తికాకముందు, త్రైపక్షికము మూడవ పక్షమున, ఊన పాణ్మాసికము ఆరవనెల పూర్తికాకముందు, ఊనాబ్దికము 12వ మాసము పూర్తికాకముందు, యోగ్యమైన దినములలో పెట్ట

---

11) యల్లాజీయె "షోడశశ్రాద్ధమేతేషు చాద్యమేకాదశే హని। మృతే హనితు కర్తవ్యం ప్రతిమాసంతు వత్సరం॥ అద్యమేకాదశే హ్నిస్యాన్మృన్యూనే తూన మాసికం। ఏకద్విత్రిదినై రూనే త్రిభాగై రూనపవవా। ఊనాబ్దికం తద్వైవస్యాదూన పాణ్మాసికం తథా। త్రై పక్షికం త్రిపక్షేస్యా ప్రవృత్తే విషమేదినే"

వలెను. (12) ప్రతి మాసమున చేయు మాసికములు 12, ఊన శ్రాద్ధములు 3, పైశ్చికం 1, మొత్తం షోడశ 16 శ్రాద్ధములు అనబడును. (13) ప్రేతను ఒక్కరినే ఉద్దేశించి చేయు శ్రాద్ధము ఏకోద్దిష్టము అందురు పితృపితామహ ప్రపితామహులను వసు రుద్రాదిత్య రూపములుగా ఉద్దేశించి చేయు శ్రాద్ధములును, విశ్వేదేవ పితృ, విష్ణుస్థానములు మూడు ఉద్దేశించి చేయు శ్రాద్ధములు పార్వణ శ్రాద్ధము అందురు. (14) సంపిండీకరణమునకు పూర్వము చేయు షోడశ శ్రాద్ధములు ఏకోద్దిష్ట విధానముగానే చేయవలెను. (15) సంవత్సరాంతమున సపిండీకరణ చేసినచో షోడశ ఏకోద్దిష్ట శ్రాద్ధములు సకాలములందు జరుపవలెను.

---

12) జాతుకర్ణిః "ద్వాదశ ప్రతిమాస్యాని హ్యాద్య పాణ్మాసికే తథా। పైశ్చికాబ్దికే చేతి శ్రాద్ధాన్యేతాని షోడశ"

13) పైతృమేధికే "ఏకముద్దిశ్య యద్దత్తమేకోద్దిష్టం ప్రకీర్తితం త్రీనుద్దిశ్యతు యత్తద్ధి పార్వణం మునయో విదుః"

14) పైఠీనసిః "సపిండీకరణా దర్వాక్ కుర్యాచ్ఛ్రాద్ధాని షోడశ। ఏకోద్దిష్ట విధానేన కుర్యాత్సర్వాణి తాని తు"

15) యల్లాజీయే "సంవత్సరాంతే సపిండీకరణపక్షే తాన్యేకోద్దిష్టాన్యేవ స్వేస్వే కాలేకర్తవ్యాని"

సపిండీకరణ హీనే శుభకార్య నిషేధం :-(16) సపిండీకరణము చేయక శుభకార్యములు చేసిన చెడు ఫలితములు కలుగును, కర్తకు నాశనముకలుగును. అశౌచముండగా శుభకార్యములు చేయరాదనినిర్ణయము. చేసిన వ్యతిరేక ఫలితములు కలుగును. 17) సపిండీకరణచేయనిచో ప్రేతకు పితృత్వప్రాప్తికలుగదు. నిత్యనైమిత్తికాది కార్యములేవియు కర్తలు మాత్రము చేయరాదు. జ్ఞాతులకు పదపకొజుత్తో అశౌచమునుండి శుద్ధియగును గాన సపిండీకరణచేయకున్నను జ్ఞాతులందరు శుభకార్యములు చేయవచ్చునని శాస్త్ర నిర్ణయము కొందరు అల్పజ్ఞులు జ్ఞాతులందరుకూడ సపిండీకరణము చేయనిచో ఏడు సూతకముండునని యు వారు శుభకార్యములు చేయరాదని చెప్పుచున్నారు.

---

16) శ్రీ వైఖానస కల్పసూత్రే "సపిండీకరణే హీనేకృతం శుభకార్యం వినశ్యతి" నృసింహవాజపేయభాష్యే. సపిండీకరణే హీనే అకృతేసతి కృతం శుభకార్యం నిషేకాది శుభకర్మ వినశ్యేతి అశుభం భవతి."
స్మృతిముక్తాఫలే "సపిండీకరణాత్పూర్వం శోభనం నవిధీయతే। యది చేత్తత్కృతం కర్మ కర్తృనాశాయకల్పతే"

17) దీక్షితయే "అసపిండీకృతే ప్రేతే పితృత్వం నోపపద్యతే।
నచ నైమిత్తికం కామ్యం ఇష్టాపూర్తాదికం నచ ॥
నిత్య కర్మాణి కుర్వీత స్మృత్యుక్తాని తథైవ చ।

ఇది శాస్త్రసమ్మతము కాదు. పితుర్బ్రహ్మశౌచం స్యాత్ మణ్మాసం మాతురేవచ। మాసత్రయంతు భార్యాయాః తదర్ధం భ్రాతృపుత్రయోః। అన్యేషాంతు సపిండానాం మాసమేకముదాహృతం'' అను ప్రమాణముచే తండ్రి చని పోయినచో సంవత్సరము, తల్లి మరణించిన ఆరునెలలు, భార్య మరణమున మూడు నెలలు, సోదరులుగాని, పుత్రులు గాని మరణించిన 45 రోజులు మిగిలిన సపిండుల విషయమై ఒకనెల అశౌచముండునని ఆ సమయమున శుభకార్యములు చేయరాదని చెప్పుచున్నారు. ఈవిషయము శాస్త్రసమ్మతము కాదు ఏలయనగా ప్రేతత్వమన్నంతవరకు పుత్రులకు అశౌచ ముండునని శాస్త్రకారులందరు ఏకకంఠముగా చెప్పియుండగా వేరువేరు వ్యక్తులకు వేరువేరు విధముగా ఆచరించుట శాస్త్ర సమ్మతము కాదు. ద్వాదశాహ సపిండీకరణానంతరం కొందరు పైన తెల్పిన విధముగా వేరువేరు విధములుగా ఏడు సూతకము పాటించుట విచారించతగినది. సపిండీకరణానంతరం పుత్రులకే అశౌచములేదు. ఇతరులకు ఉన్నదని మోసగించుట ఆశ్చర్యకరము. సపిండీకరణయందు ప్రేత విముక్తి కలుగును. ''ఇతః పరం ప్రేతశబ్దోనాస్తి'' అను ప్రయోగముతో ఏడు సూతకం సపిండీకరణతోనే పూర్తియగునని నిర్ణయంఅగుచున్నది

వంశజానామసంస్కారే త్వాశౌచంతు కథం భవేత్ ॥
దశాహాత్పరతశ్శుద్ధిః జ్ఞాతీనాంచ విశేషతః।
గర్భాది ప్రాశనాంతాని ప్రాప్తకాలం వలంఘయేత్ ॥
జ్ఞాతీనాం ప్రేతకార్యాణి అకుర్వన్నపి కారయేత్ ॥

సపిండీకరణ కాలములు :- సపిండీకరణము సంవత్సరాంతము ననే చేయవలెనా ? సంవత్సరములోపు ముఖ్యకాలములేమైనా యున్నవా అని శాస్త్రపరిశీలన చేసినచో ప్రేత ఆప్యాయన కాలములు కొన్ని ముఖ్యమైనవి శాస్త్రములందు చెప్పబడినవి 18) 11వ రోజునగాని, 12వ రోజునగాని, 13వ రోజునగాని, మూడవ పక్షమునగాని, మూడవ మాసమునగాని, ఆరవ మాసమునగాని, 11వ మాసమునగాని, సంవత్సరాంతమున గాని, 2వ రోజునగాని, శుభకార్యములు చేయవలసి వచ్చినప్పుడు నాందీశ్రాద్ధమునకు పూర్వదినమునగాని, సపిండీకరణ చేయవలెనని స్మృతిరత్నమున పదికాలములు ముఖ్యముగా చెప్పిరి. 19) కాలాదర్శమునకూడ 11, 12 రోజులందుగాని, మూడవ పక్షమునగాని, 3, 6, 11 మాసములందుగాని, సంవత్సరాంతమునగాని, శుభకార్యములు చేయవలసి వచ్చినపుడు గాని, సపిండీకరణ చేయవచ్చునని ఎనిమిది ముఖ్యకాలములు

18) స్మృతిరత్నే ఏకాదశే ద్వాదశేహ్ని త్రయోదశేదినేపివా
త్రిపక్షేవా త్రిమాసేవా షష్ఠే వైకాదశేపివా॥
వత్సరాంతే పివా కుర్యా త్త్రయోవింశ దినేపివా।
వృద్ధి పూర్వ దినేవేతి దశకాలాస్సపిండనే॥

19) కాలాదర్శే "ఏకాదశే ద్వాదశేహ్ని త్రిపక్షేవా త్రిమాసకే। షష్ఠే వైకాదశే వాబ్దే సంపూర్ణేవా శుభాగమే॥
సపిండీకరణ స్యేత్థమష్టౌ కాలాః ప్రకీర్తితాః ।

చెప్పిరి. 20) కాత్యాయన స్మృతియందు సంవత్సరాంతమునగాని మూడవ పక్షమునగాని, 12వ రోజునగాని సపిండీకరణచేసి శుభకార్యములు చేయవచ్చునని చెప్పిరి. 21) అంగీరసుడుకూడ 12వ రోజునగాని మూడవపక్షమునగాని, మూడవ మాసమునగాని, ఆరవ మాసమునగాని, 11వ మాసమునగాని సపిండీకరణచేసి వృద్ధికార్యము అనగా శుభ కార్యములు చేయవలెనని చెప్పిరి. 22) ప్రేత తృప్తికాలముకైన 12, 6, 3 మాసములందుగాని, 12వ రోజునగాని సపిండీకరణ చేసి నిష్కాది శుభకార్యములు చేయవలెనని, శ్రీ వైఖానస కల్పసూత్రమందు చెప్పబడెను. ఈ విషయము పైతృమేధిక ప్రయోగమునందును, నృసింహవాజపేయ భాష్యము

---

20) కాత్యాయనస్మృతౌ॥ తతస్సంవత్సరే పూర్ణే సపిండీకరణం భవేత్। ద్వాదశాహే త్రిపక్షే వా యదావాఽవృద్ధిరాపతేత్॥

21) అంగిరాఃII ద్వాదశాహే త్రిపక్షే వా తృతీయేమాసి షష్ఠమే। ఏకాదశేవా మాస్యబ్దే వృద్ధౌ కుర్యాత్స పిండతాం॥

22) శ్రీసూత్రే "ద్వాదశే షష్ఠే తృతీయేవా మాసే శుభ కార్యే ప్రాప్తే ద్వాదశాహేవా సపిండీకరణం కుర్యాత్" పైతృమేధికే "మరణకాలా దారభ్య ద్వాదశే మాసేవా

నందుకూడ ఇదేవిధముగా చెప్పబడెను. కావున వివాహాది శుభకార్యములు చేయవలసి వచ్చినపుడు సంవత్సరాంతమున చేయవలసిన సపిండీకరణ సంవత్సరం లోపునే ముఖ్యకాలము లందు చేయవచ్చునని శాస్త్ర నిర్ణయము.

ద్వాదశాహ (12వ రోజు) ప్రశస్త్యము :— సపిండీకరణ చేయుటకు సంవత్సరంలోపు ముఖ్య కాలములలో 12వ రోజు నకు మిక్కిలి ప్రాధాన్యము నిచ్చిరి. 23) శరీరము అస్థిరత్వము కలదగుట వలనను, యుగధర్మములచే మానవులు అల్పాయు వులు కలవారగుటచేతను, సంవత్సరము వరకు జీవించుటకు

షష్ఠే మాసే తృతీయేవా మాసే నిషేకాది శుభకర్మణ్యా గతే సతి ద్వాదశాహేవా సపిండీకరణం కుర్యాత్."
నృసింహవాజపేయభాష్యే "సంవత్సరాదర్వాగ్యది శుభా గమో భవతి యస్మా త్కారణాత్ ఏకోద్దిష్టాదారభ్య త్రిమాస ఇతివా షణ్మాస ఇతివా సంవత్సర ఇతివా ప్రేతా ప్యాయనకాలః ప్రేత తృప్తికాలో భవతి. తస్మా త్కారణాత్ తేషుత్రిషుకాలేషు ఇష్టకాలే మాసే ద్వాదశాహేవా సపిండీకరణం కర్తవ్యం"

23) స్మృతిముక్తాఫలే "ద్వాదశాహే సపిండీకరణం షోడశ శ్రాద్ధపూర్వకం కర్తవ్యం. తదపి ప్రశస్తం" సంవత్సర ప్రతిమాపై ద్వాదశరాత్రయః ఇతిశృతేః।

సమ్మతము లేనందున 12వ రోజు సంవత్సరాంతముతో సమాన మని వేదములు చెప్పుటచేతను ఒకే కుమారుడున్నవారు సపిండీకరణ 12వ రోజుననే చేయవలెను. ఇంకను 24) కర్త నిత్యహోమము చేయువాడైనచో చనిపోయినవాడు నిత్యహోమము చేయనివాడైనను 12వ రోజుననే సపిండీకరణ చేయవలెను, 12 రోజులు దాటినచో నిత్యోపాసనకు విచ్ఛిన్నము కలుగును. కాన నిత్యాగ్నిహోత్రము కలవాడు తప్పక 12వ రోజుననే సపిండీకరణ చేయవలెనని శాస్త్ర నిర్ణయము. యజమానియు చనిపోయినవాడును నిత్యాగ్నిహోత్రులు కానిచో సంవత్సరాంతమున సపిండీకరణ చేయవచ్చును. కాని శుభకర్మలు చేయవలసి వచ్చినచో ముఖ్య కాలములందు 12వ రోజున సపిండీకరణ చేయవలెను. 25) నిషేకాది శుభ కార్యములు చేయవలసి వచ్చినచో 12వ రోజు సపిండీకరణ చేయవలెనని నృసింహవాజపేయ భాష్యమునకూడ కలదు.

శ్లో॥ ఆసంత్యాత్కుల ధర్మాణాం పుంసాం వై వాయుమఃయాత్। అస్థిరత్వాత్త శరీరస్య ద్వాదశాహాః ప్రశస్యతే॥ ఇతిస్మరణాచ్చ ఏకపుత్రస్య ద్వాదశాహ ఏవ ముఖ్యః "కస్సంవత్సరం జీవిష్యతి" ఇతిశ్రుతేః।

శ్లో॥ ఏకపుత్రో ఽగ్నిమాంశ్చైవ కుర్వీత ద్వాదశేహని।
సపిండీకరణశ్రాద్ధం తయోరేవ ఇతిస్థితిః॥
సపిండీకరణం పిత్రోః కుర్యాదేకోహ్యసంస్కృతః।
అస్థిరత్వాచ్ఛరీరస్య ద్వాదశాహాః ప్రశస్యతే॥

26) "ప్రేత 12వ రోజున ప్రేతపురమును చేరును" అని దీక్షా తీయమున యున్నది. కావున శాస్త్ర ప్రమాణముల వనుస రించి ఒకే కుమారుడున్నవారుగాని, కర్త నిత్యహోమము చేయువాడైనను, వివాహాది శుభకర్మలు చేయవలసి వచ్చినను (12వ రోజు) ద్వాదశాహమున సపిండీకరణ చేయుట శ్రేష్ఠ మని శాస్త్ర నిర్ణయము.

ద్వాదశాహ సపిండీకరణే షోడశ శ్రాద్ధకాల నిర్ణయము :-

సంవత్సరాంతమున సపిండీకరణ చేసిన షోడశ (16) శ్రాద్ధ ములు చెప్పబడిన స్వకాలములలో ఆచరించవలెను. 27) 12వ

---

24) భవిష్యత్పురాణే॥ యజమానోఽగ్నిమాన్ రాజన్ ప్రేతశ్చాగ్నిమాన్ భవేత్ ।
ద్వాదశాహే భవేత్కార్యం సపిండీకరణం సుతైః॥
సపిండీకరణం కుర్యాత్ యజమానస్త్వనగ్నిమాన్।
అనాహితాగ్నేః ప్రేతస్య పూర్ణేబ్దే భరతర్షభ॥
ద్వాదశేహని షష్ఠే వా త్రిపక్షే వా త్రిమాసికా।
ఏకాదశేపి వా మాసి మంగళం స్యాదుపస్థితం॥

25) నృసింహ వాజపేయభాష్యే॥ శుభకార్యే ప్రాప్తే నిపే కాదా శుభకర్మణ్యాగతేసతి ద్వాదశాహే సపిండీకరణం కర్తవ్యం॥

26) దీక్షితీయె॥ యస్మాత్ప్రేతపురం ప్రేతో ద్వాదశాహాని ధీయతే॥

రోజున సపిండీకరణ చేసినచో షోడశ ఏకోద్దిష్ట శ్రాద్ధములు 11వ రోజుననే చేయవలెను. వేరువిధముగా చేసినచో ఏకోద్దిష్ట శ్రాద్ధములు నిష్ఫలము అగును. దేశకాలాది పరిస్థితుల చేతను మృత్యురోగాది భయముల చేతను షోడశ శ్రాద్ధములను అపకర్షణచేసి 11వ రోజు చేయవలెను. 12వ రోజు సపిండీకరణ చేయవలెను. శుభకార్య నిమిత్తము సంవత్సరములోపున సపిండీకరణ చేయవలసి వచ్చినచో అప్పటివరకు కొన్ని ఏకోద్దిష్ట శ్రాద్ధములు పూర్తి అయిన మిగిలిన శ్రాద్ధములు కూడ సపిండీకరణ దినమునకు పూర్వ దినమున చేయవలెను. సపిండీకరణానంతరం షోడశ శ్రాద్ధ (మాసిక విధి :- సంవత్సరములోపు 12వ రోజున సపిండీకరణము చేసినచో 11వ రోజు షోడశ ఏకోద్దిష్ట శ్రాద్ధమునందు పెట్టిన 16 శ్రాద్ధములను మకల సపిండీకరణానంతరం సకాలములో పెట్టవలెను.

---

27) స్మృతిముక్తాఫలే॥ ద్వాదశాహా సపిండీకరణీ ఏకోద్దిష్టాదీని ఏకాదశాహే కుర్యాత్.
అన్యథా ఏకోద్దిష్టంతు నిష్ఫలం।
ప్రచేతాః॥ షోడశాదీని సర్వాణి కుర్యాదేకాదశేహని।
సపిండీకరణం చాపి కుర్యాద్వా ద్వాదశేహని॥
గౌతమః॥ దేశకాలాది వైషమ్యాత్ మృత్యురోగాది శంకయా। ఏకాదశేహ్నీ కార్యాణి హ్యపకృష్యాపి షోడశ॥ స్మృతిరత్నే॥ సపిండీకరణ శ్రాద్ధం ద్వాదశాహే

శాని ఏకోద్దిష్ట నిధానముగా ప్రేతనుద్దేశించి చేయరాదు. 28) ప్రతి పురుషోద్దేశ్యముగాను దైవాద్యంతముగాను అనగా పురూరవ ఆర్ద్రవ సంజ్ఞిక విశ్వేదేవులు వసురుద్రాదిత్య రూపములుగాయున్న పితృపితామహప్రపితామహులను, శ్రాద్ధర్తృక శ్రీమహావిష్ణువును ఆరాధించి చేయవలెను. సపిండీకరణానంతరం విశ్వేదేవులు, విష్ణువును ఆరాధించక చేయు శ్రాద్ధము వలన తల్లిదండ్రులను, గురువును హింస చేసినంత పాపము పొందును. 29) ఆద్యంతములయందు దేవతలనుంచి మధ్యయందు పితృదేవతలతో శ్రాద్ధము పెట్టుట శుభాభివృద్ధికరమైనది. పిత్రాద్యంతముగా శ్రాద్ధము చేసిన వంశనాశనము కలుగును. అనగా విశ్వేదేవులు లేకుండా మొదటగా పితృస్థానము పెట్టియు, విష్ణుస్థానము లేకుండా అంతమునందు పితృస్థానము పెట్టియు శ్రాద్ధము చేయరాదు ఇత్యాది ప్రమాణ వచనములచే సపిండీకరణతో ప్రేతత్వము పోవుననియు సపిండీకరణ తరువాతచేయు శ్రాద్ధములు దైవాద్యంతములుగా చేయవలెనని శాస్త్ర నిర్ణయము.

యదా భవేత్। తదాపి కృష్ణ ర్క్షదాహే శ్రాద్ధాన్యేవ తు షోడశ॥

28) స్మృతిరత్నే॥

యత్ర యత్ర ప్రదాతవ్యం సపిండీకరణాత్పరం।
తత్రపార్వణవచ్ఛ్రాద్ధం కార్యమభ్యుదయాదృతే॥
స్మృతిముక్తాఫలే॥

సపిండీకరణానంతరం శుభ కార్య నిర్ణయం:. 30) సపిండీకరణా

నంతరం ఏడుసూతకం లేదు. కావున శుభకార్యములు చేయ వచ్చును, బ్రహ్మచర్యాది నియమములు పాటించనవసరము లేదు. సపిండీకరణానంతరం ప్రేతరూపము పిత్రురూపముగా మారును. "ఇతఃపరం ప్రేతశబ్దోనా స్తి" అని చెప్పబడివది. పితరులకు ప్రేతరూప మున్నంతవరకే తనయులకు అశౌచ ముండునని శాస్త్రము. సపిండీకరణానంతరం వివాహ ఉపనయ నాది శుభకార్యములు చేయవచ్చును. దోషములేదు.

సపిండీకరణాదూర్ధ్వం దైవహీనం కరోతియః।
మాతాపితృ గురుఘ్నఃస్యాత్ ఆత్మఘాతీచ జాయతే॥

29) స్మృత్యంతరే॥

దైవాద్యంతం తదీహ్యేత పిత్రాద్యంతం న తద్భవేత్।
పిత్రాద్యంతం వహామాపః క్షిప్రం నశ్యతి సాన్వయః॥

30) ధర్మప్రవృత్తి॥

వివాహాదీని ప్రకుర్వీత యదామహతి సంక్రమే।
సపిండీకరణాదూర్ధ్వం మాసికాన్యప కృష్యచ॥
కన్యాయాశ్చాతి కాలశ్చేద్వరస్యాపి భవేద్యది।
తస్యోద్వాహే న దోషోస్తి తథాచైవోపనాయనే॥

మత్స్యపురాణే॥

సపిండీకరణాదూర్ధ్వం ప్రేతఃపార్వణ భుల్భవేత్।
వృద్ధిష్టా పూర్తయోగ్యశ్చ గృహస్థస్య సదాభవేత్॥

12వ రోజు సపిండీకరణ చేసినచో 13వ రోజునుండి వివాహాది శుభకార్యములు చేయవచ్చును. బ్రహ్మచర్యాది నియమములు పాటించనవసరములేదు. ఏడుసూతకం ఉండదు. కావునసే నేటికిని చాలమంది 13వ రోజున పరమపద ఉత్సవం అను పేరుతో చనిపోయిన వ్యక్తిని వసురూపముగా ఆరాధించి రాజలాంఛనములు అనగా వేదమంత్రములు, మేళము, కాగడాలు, ఛత్రం, వింజామరలు మొదలైన విభవముతో కర్తను దేవాలయమునకు తీసుకువెళ్ళి అచ్చటనున్న దైవమునకు అర్చనాది కైంకర్యములు కర్తచేత చేయించుటగాని, అట్టి అవకాశము లేకున్న ఇంటివద్దనే అర్చనాది కైంకర్యములు చేయించుట జరుగుచున్నది. సపిండీకరణతో ఏడుసూతకం పోకున్నచో ఈ కార్యక్రమము చేయుటకు అర్హతయే లేదు. కావున సపిండీకరణానంతరం ఏడు సూతకం లేదని నిర్ణయమగుచున్నది.

దీక్షి తేయే ।

నకుర్యాత్ప్రేత కార్యాణి నిత్యనైమిత్తి కాన్యపి ।
న కుర్యా త్తావ దాశౌచం యావత్ప్రేతస్య మోక్షణం॥
ప్రేత శ్రాద్ధాని శిష్టాని సపిండీకరణంతధా ।
అపకృష్యాపి కుర్వీత కర్తానాందీముఖేద్విజః ॥

స్మృతి ముక్తాఫలే ॥

సపిండీకరణ కర్తుః శుభాగమే సపిండీకరణం కృత్వైవ శుభకర్మ కర్తవ్యం.

ప్రస్తుతం జరుగుచున్న పద్ధతి - దాని లోపములు :— ప్రస్తుత కాలమున ఒకే కుమారుడున్న వారుగాని, అనేకమంది కుమారులున్న వారుగాని, నిత్యాగ్ని హోత్రము లున్నవారుగాని, లేని వారుగాని, వివాహాది శుభకార్యములు అవసరమున్న వారుగాని, అవసరములు లేనివారుగాని అందరు 12వ రోజునే సపిండీకరణ చేయుచున్నారు. ద్విజేతరులుకూడ పెద్దకర్మ అను పేరున పెద్దపుత్రులు చిన్న పుత్రులు పౌరోహితునకిచ్చి పిండితో సపిండీకరణ 16 రోజుల లోపుననే చేయుచున్నారు. చిన్న పుత్రులు అనగా షోడశ శ్రాద్ధములు, పెద్దపుత్రులు అనగా

శ్లో॥ కృతే సపిండీకరణేతు పుత్రోర్నబ్రహ్మచర్యం పరిరక్షణీయం। తద్రక్షణే బాధి మహాత్ఫలం స్యాన్నివర్తనే చ స్ఖలనేన దోషః॥

మాతాపిత్రోః మృతాబ్దేవపనాది నిషేధవచనాని సంవత్సరాంత సపిండీకరణాభిప్రాయాణి తచ్చకేశ ధారణం బ్రహ్మచర్యాది నియమేన సహకర్తవ్యం ద్వాదశాహాది సాపిండ్యేతదూర్ధ్వం న కేశధారణాది నియమః

దీక్షి తేయే॥

వత్సరాంత సపిండీకరణాభిప్రాయేణ పతివత్సరం బ్రహ్మచారి వ్రతంచరేదిత్యుక్తం ఉత్తరత్ర మాసే తైల సంపర్కః తృతీయేవా మంగళయోగో భవతి ఇతివక్ష్యమాణత్వాత్స్మృతి ప్రతిపాదితత్వాచ్చ సపిండీకరణాంత మేవ పితృత్వం॥ ఇతి.

సపిండీకరణము. [పెద్దకర్మ] సపిండీకరణము చేసిన తరువాత కూడ చాలమంది వీడుసూతక మున్నదని భావించి దేవాలయములకు వెళ్ళక, పూజా కార్యక్రమములు వివాహాది శుభ కార్యములు పుష్కర శ్రాద్ధాది పిత్రు కార్యములు మాత్రమే చేయుట లేదు. మిగిలిన బ్రహ్మచర్యాది నియమములు పాటించుట లేదు.

మనం తెలిసికొని ఆచరించవలసిన విషయం :- సంవత్సరాంత

సపిండీకరణ విషయమున చెప్పిన నియమము లన్నియు 12వ రోజు చేయు సపిండీకరణతో పూర్తియగును. ప్రేత విముక్తి కలుగునుగాన వీడుసూతకం సపిండీకరణ [పెద్దకర్మ] తోనే సమాప్తి యగును. 13వ రోజునుండి [పెద్దకర్మ అయిన తరువాత] అర్చనాది దైవకార్యములు, వివాహాది శుభకార్యములు, పితృకార్యములు అన్నియు చేయవచ్చును. బ్రహ్మచర్యాది నియమములు, కేశధారణము ఆచరించవవసరం లేదు. శాస్త్రములోని విషయములు ఆచరించనందున కలుగు స్ఖలితం:

శాస్త్రములో లేకయిననూ శిష్టులనుండి ఆచరణలోనుండు ఆచారములు సదాచారములని కొందరు వాదించుచున్నారు. 31) సదాచారమనగా వేదములకును, ధర్మశాస్త్రములకును అనుకూలముగాయున్న పారంపర్య ఆచారముగా యుండవలెను

---

31) శ్లో॥ యస్మిన్ దేశే య ఆచారః పారంపర్య క్రమాగతః।
శ్రుతిస్మృత్య విరోధేన సదాచారస్స ఉచ్యతే।

ధర్మశాస్త్రములకు విరోధముగా యున్న ఆచారము దురాచారమనబడును. 82) శాస్త్రసమ్మతముకాక ఎవరికితోచినట్లు వారు ఆచరించుచున్న కర్మలు సత్ఫలితము కలుగచేయవు శాస్త్రమును వదలి ఇష్టము వచ్చినట్లు పనులు చేయుటవలన వారికి సుఖముగాని, మోక్షప్రాప్తిగాని సిద్ధిపొందుటగాని కలుగనేరవు. కావున శాస్త్రవిధి తెలిసి కర్మలు చేయవలెనని భగవద్గీతయందు శ్రీకృష్ణ భగవానుడు ఆజ్ఞాపించియున్నారు.

శ్లో॥ కాయేనవాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యా ఽఽత్మనావా ప్రకృతే స్స్వభావాత్
కరోమి యద్యత్ సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి॥

శ్లో॥ యదక్షర పదభ్రష్టం మాత్రాహీనంతు యద్భవేత్ ।
తత్సర్వం క్షమ్యతాం దేవ నారాయణ నమోస్తుతే॥

పరాశర వంశోద్భవుండును, భారద్వాజ సగోత్రుండును, బుధజన విధేయుడునగు రామకృష్ణమాచార్య కృత ఏడుసూతక నిర్ణయం సమాప్తం

ఓం తత్సత్.

---

82) భగవద్గీత॥
యశ్శాస్త్రవిధి ముత్సృజ్యవర్తతే కామకారతః।
నససిద్ధిమవాప్నోతి న సుఖం న పరాంగతిం॥
తస్మాచ్ఛాస్త్రం ప్రమాణంతే కార్యాకార్య వ్యవస్థితౌ।
జ్ఞాత్వా శాస్త్ర విధానోక్తం కర్మకర్తుమిహార్హసి॥

సత్యప్రచార గ్రంథమాల నియమములు

వేదములందలి, ఆర్ష గ్రంథములందలి సత్యమును అందరకు అందుబాటులోనుండు భాషలో ప్ర చా ర ం చేయవలెనని తలంచి సత్యప్రచార గ్రంథమాలను సహృదయుల ప్రోత్సాహముతో కుమ్మముూరులో స్థాపించటమైనది. కొన్ని కొన్ని ప్రాంతములకు మాత్రమే పరిమితమై శాస్త్రమునకు అపకారం కల్గించు దురాచారములను ఖండించుచు, సదాచారములను ప్రోత్సహించుచు శాస్త్రమందలి సత్యమును నిరూపించి ప్రచారము చేయుటయే గ్రంథమాల ముఖ్యోద్దేశ్యము. గ్రంథమాలకు 500 రూ. పైన విరాళమిచ్చినవారు మహారాజపోషకులుగాను, 116 రూ. పైన విరాళమిచ్చినవారు రాజపోషకులుగాను, 58 రూ. పైన విరాళమిచ్చినవారు పోషకులుగాను అంతకు తక్కువ ఇచ్చినవారు అభిమానులుగాను నిర్ణయించటమైనది. గ్రంథమాలయందు ప్రచురించు గ్రంథములలో ఒక గ్రంథమునందు మాత్రము మహారాజ పోషకుల ఫొటో ఒకదానిని ప్రచురించుటయు, గ్రంథమాలలోని ప్రతి కుసుమమున వీరి పేరు ప్రకటించుట, గ్రంథములన్నియు వీరికి ఉచితముగా ఇవ్వబడును, రాజపోషకుల పేర్లు ప్రతి కుసుమమున ప్రకటించబడును. గ్రంథమాల యందలి గ్రంథములన్నియు ఉచితముగా యివ్వబడును. పోషకుల పేర్లు ప్రతి కుసుమమున ప్రకటించబడును. వీరికి మొదటి గ్రంథము ఉచితముగా యివ్వబడును. మిగిలిన గ్రంథములు తక్కువ ఖరీదుకు యివ్వబడును. అభిమానుల పేర్లు ఆ గ్రంథమున మాత్రమే ప్రకటన జరుగును. ఒక్క గ్రంథము మాత్రమే ఉచితముగా యివ్వబడును.

గ్రంథకర్త పరిచయం

పేరు : పరాశరం రామకృష్ణమాచార్యులు

జననం : సర్వధారి-మార్గశిర-శుక్ల పంచమి
ఆదివారం 1948

జన్మస్థలం : అయినంపూడి - కృష్ణాజిల్లా
పమిడిముక్కల మండలం

జనకజనకులు : Dr. P. Ch. వీరరాఘవాచార్యులు, సరస్వతి

వృత్తి : ఉపాధ్యాయుడు

అభిరుచులు : వైఖానసాచార ధర్మశాస్త్ర సత్యాన్వేషణ
సత్యప్రచారం

(Sri Vijayalakshmi Press – Vuyyuru Phone : 545)